www.akshratimes.com
తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ఆర్టీఎఫ్ అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**అనంతపురం,జులై28.అక్షరటైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ టీచర్స్ ఫెడరేషన్ (ఆర్టీఎఫ్-ఏపీ) అనంతపురం జిల్లా ప్రాంతీయ సమావేశం మంగళవారం అనంతపురం ఉపాధ్యాయ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఎం.నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఐఫియా చీఫ్ ప్యాట్రన్ శ్రీ సుబ్బారెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు, రిటైర్డ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ చంగల్‌రాయ మందాడి, ఆర్టిఎఫ్ నంద్యాల జిల్లా ప్రతినిధి అబ్దుల్ వహీద్, చిత్తూరు జిల్లా ప్రతినిధి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ నాయక్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షన్, వైద్య సదుపాయాలు, పెండింగ్ బకాయిలు వంటి ముఖ్య సమస్యల పరిష్కారం కోసం రిటైర్డ్ ఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీఆర్టీఎఫ్‌ను బలోపేతం చేసి, రిటైర్డ్ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రిటైర్డ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా జోసెఫ్, జిల్లా కో-కన్వీనర్‌గా ఎం.నరసింహులు, సభ్యులుగా రామాంజనేయులు, వి.వి.సుబ్బారెడ్డి, రామకృష్ణ, సదాశివ, సాయిబాబా, సూర్యనారాయణ, విశ్వనాథ్ ఉన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సమావేశంలో పాల్గొన్న నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అభినందించి, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, ఆదినారాయణ, నాగేంద్ర రెడ్డి, ఫణీంద్రనాథ్ రావుతో పాటు జిల్లాలోని పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజల్ని వెంటాడుతున్నాయి

**2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**దాదులూరులో ఇంటింటికి వెళ్లి ప్రజల్ని కలుసుకున్న ఎమ్మెల్యే సునీత**

**గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎమ్మెల్యే సునీతకు ఫిర్యాదులు**

**వెంటనే హౌసింగ్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సునీత**

**ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ**






**అనంతపురం,జూలై28.అక్షరటైమ్స్:-** గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు నేటికీ ప్రజలను వెంటాడుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, గ్రామస్తులు, తల్లికి వందనం పథకం వర్తించిన విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పల్లికి వందనం పథకం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్తూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కనగానపల్లి మండలంతో పాటు దాదులూరు పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి చేశారన్నది వివరించారు. మరోవైపు చదువుకునే పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లోనూ తల్లికి వందనం పథకం గురించి ఆరా తీశారు. మీకు పథకం వచ్చిందా.. ఎంతమంది పిల్లలు ఉన్నారు. ఎంతమందికి వచ్చిందన్నది ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ఈ పథకంపై మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం వర్తింపజేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సునీతకు చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రామస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించమని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. అయితే గ్రామంలో ఎక్కువ మంది తమకు గత ప్రభుత్వాలలో ఇల్లు కేటాయించినప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా అవి నేటికీ రాలేదన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వివిధ రకాల సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే హౌసింగ్ అధికారులతో మాట్లాడారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను వారు వివరించారు. వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. అవసరమైతే హౌసింగ్ ఎండి, మంత్రి వద్దకు కూడా ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు కారణంగా ప్రజలు నేటికీ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని.. ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు వాటన్నింటినీ సరిచేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలోనూ మేము చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి ఇంటిలోనూ తమకు సంక్షేమ పథకాలు అందాయన్న సంతృప్తి కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తాము ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామానికి చెందిన బోయ కేశన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

# దగా డీఎస్సీపై 'అనంత' పోరుబాట

**యువజన, విద్యార్థి విభాగాలతో అనంతపురంలో కదంతొక్కిన వైసీపీ శ్రేణులు**

**డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్**

**ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతిపై ప్రభుత్వానికి అల్టిమేటం**





**అనంతపురం,జూలై28.అక్షరటైమ్స్:-** రాష్ట్రంలో దగాపడ్డ డీఎస్సీ అభ్యర్థులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. సోమవారం అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానహారం చేపట్టారు. ర్యాలీలో వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వైసీపీ, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు పాల్గొని కదం తొక్కారు. డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నినదించారు. నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై విద్యార్థులు, యువత గళం విప్పాయి. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి, యువజనుల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలం అయ్యాయని మండిపడ్డారు. నీట్ పరీక్ష లీకేజీపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగితే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారన్నారు. ఈ రాష్ట్రంలో డీఎస్సీ నియమకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవినీతి జరిగిందని విమర్శించారు. పరీక్షలు నిర్వహించే విభాగంలోని ఉద్యోగులే డీఎస్సీలో ఎంపికయ్యారన్నారు. నారా లోకేష్ రాజీనామా చేయకపోతే యువత, విద్యార్థులు తమ సత్తా ఏంటో చూపిస్తారని తెలిపారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధమని నారా లోకేష్ చెబుతున్నారని.. వైఎస్ఆర్‌సీపీ కూడా చర్చకు సిద్ధమని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9 వేల కోట్లు ఉన్నాయని.. విద్యార్థులు సర్టిఫికెట్లు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండేళ్లు గడిచినా నిరుద్యోగ భృతి ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వమిదని మండిపడ్డారు. నారా లోకేష్ రాజీనామా చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఒకే నోటిఫికేషన్‌తో 1.35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినా ఎక్కడా చిన్న ఆరోపణ కూడా రాలేదన్నారు. రోస్టర్, మెరిట్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి సంతకం చేసిన డీఎస్సీని అక్రమాల పుట్టగా మార్చేశారని విమర్శించారు. డబ్బులిస్తే చాలు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి తెచ్చారన్నారు. కష్టపడి చదివితే ఉద్యోగం వస్తుందని యువత భావిస్తే కనీసం మెరిట్ లిస్ట్ కూడా ప్రకటించకుండా పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. డీఎస్సీలో ఎలా అవినీతి, అక్రమాలు జరిగాయో వైఎస్ జగన్ ప్రెస్‌మీట్ పెట్టి వివరించినా ఈ ప్రభుత్వం, నారా లోకేష్ సమాధానం ఇవ్వలేదన్నారు. నిజంగా అక్రమాలు జరగలేదని భావిస్తే తక్షణం సీబీఐ విచారణ చేయించేందుకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. వైఎస్ జగన్ అమ్మ ఒడి పథకాన్ని రూపొందిస్తే దాన్ని తల్లికి వందనంగా మార్చి అర్హులకు కూడా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. రెండేళ్లుగా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఒక్కో నిరుద్యోగికి ఈ ప్రభుత్వం రూ.75 వేలు బాకీ పడిందన్నారు. నారా లోకేష్ రాజీనామా చేయకపోతే యువత సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. ఫీజురీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లను ఇవ్వడం లేదని, తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# వసతి గృహాలలో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ జారీచేసిన ఉత్తర్లను వెంటనే వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

**రాయదుర్గం,జూలై28.అక్షరటైమ్స్:-** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధుల ప్రవేశాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.విద్యార్థుల సంక్షేమాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం, వారి సమస్యలను వెలుగులోకి తెచ్చే విద్యార్థి సంఘాలను హాస్టళ్లకు దూరం చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య. ఈ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, వాటి పరిష్కారం కోసం పోరాడి విజయాలు సాధించడంలో విద్యార్థి సంఘాలు సంఘాలు చారిత్రక పాత్ర పోషించాయి. ఎక్కడో జరిగిన సంఘటన ఆధారంగా ఈ ఉత్తర్వులు ఇచ్చారని వెల్లడించారు. జరిగిన ఘటనపై విచారించి అవసరమైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.ఇప్పటికీ రాష్ట్రంలోని అనేక వసతి గృహాల్లో నేటికీ నాణ్యమైన ఆహారం లేకపోవడం, తాగునీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలు, మరుగుదొడ్లు, సిబ్బంది కొరత వంటి అనేక సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించేది, విద్యార్థుల తరఫున ఉద్యమించేది విద్యార్థి సంఘాలే. అలాంటి సంఘాల ప్రవేశాన్ని నిషేధించడం అంటే సమస్యలను పరిష్కరించడం కాకుండా వాటిని బయటకు రాకుండా అడ్డుకోవడమే. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావప్రకటనా స్వేచ్ఛ, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే హక్కును కల్పించింది. విద్యార్థి సంఘాలు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రజాస్వామ్య సంస్థలు. అలాంటి సంఘాలను హాస్టళ్లలోకి అనుమతించకపోవడం విద్యార్థుల రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాయడమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను అవమానించడం. ప్రజాస్వామ్యంను కాపాడుకునేందుకు విద్యార్థుల పోరాటాన్ని గుర్తించుకోవాలి. నిర్బంధిస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుంది. హాస్టళ్లలో ఉన్న లోపాలను సరిదిద్దడానికి చర్యలు తీసుకోవాల్సింది పోయి, వాటిని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ జారీ చేసిన ఈ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి విస్తృత స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ హెచ్చరిస్తోంది.



# పీవీకేకే విద్యార్థులకు మోల్డ్-టెక్ టెక్నాలజీస్‌లో ఉద్యోగాలు



**అనంతపురం,జూలై28.అక్షరటైమ్స్:-** స్థానిక రుద్రంపేట, అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నేడు ప్రముఖ సంస్థ మోల్డ్-టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. పీవీకేకే ఐటీ బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు ఈ ప్రాంగణ నియామకాలు నిర్వహించామని, ఎంపికైన విద్యార్థులు ట్రైనీ సీఏడీ ఇంజినీర్ హోదాలో నియమితులవుతారని. వీరికి వార్షిక వేతనం రూ.3.5 లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్లేస్మెంట్స్ డీన్ డాక్టర్ భాను కిరణ్ మాట్లాడుతూ.. ఈ నియామక ప్రక్రియలో భాగంగా అప్టిట్యూడ్, రీజనింగ్, సంబంధిత సబ్జెక్ట్ పరీక్ష, సర్టిఫికేషన్ పరీక్ష, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సంస్థ హెచ్ఆర్ మేనేజర్ సురేష్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వహీదా, సివిల్ విభాగాధిపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెరవరి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల కు విద్యార్థి తల్లిదండ్రులు కుర్చీలు వితరణ



**శింగనమల,జులై28.అక్షరటైమ్స్:-** శింగనమల మండలము పెరవలి గ్రామం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలోని 2025 - 26 బ్యాచ్కు చెందిన రాఘవేంద్ర పదో తరగతిలో స్కూల్ మూడవ స్థానంలో రావడంతో పాఠశాల రుణం తీర్చుకోవాలని తపన తో ఆరు కుర్చీలు వితరణ తల్లిదండ్రులు చేయడం జరిగింది. రాఘవేంద్ర అనే అబ్బాయి రాష్ట్రస్థాయిలో జిల్లాస్థాయి లో స్విమ్మింగ్, బేస్బాల్ జిల్లా తరఫున ఆడడం విశేషం రాఘవేంద్ర తండ్రి అయిన తిరుపాలు పాఠశాలకు వచ్చి ప్రార్థన సమక్షంలో మా కుమారుడికి మంచి విద్యార్థిగా క్రీడాకారుడుగా తీర్చిదిద్దిన పాఠశాలకు తమ వంతు 6 కుర్చీలు వితరణ చేయడంతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా సంతోషపడ్డారు అదే విధంగా పిడి నరసింహారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఇలాగే మొదటి స్థానం రావాలని ఆయన విద్యార్థులకు ప్రేరణ చేశారు. మెగాపేరియన్స్ మీటింగ్లో మండల కన్వీనర్ అయిన మారుతి నాయుడు మాట్లాడిన అంశాలను గుర్తుకు తీసుకురావడం జరిగింది . మొదటి స్థానం వస్తే ఒక తులం బంగారం ఇస్తామని మాటల్లో గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి సావిత్రి మరియు పిడి నరసింహారెడ్డికి కుర్చీలో అందజేయడం జరిగింది. అందుకు ప్రధానోపాధ్యాయులైన ముక్కర హరినాథ్ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించారు.

# పామిడిలో నేడు గురు పౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా ఉత్సవ విగ్రహాంన్ని ఘనంగా ఊరేగించారు



**పామిడి,జులై28.అక్షరటైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలో పెన్నా నది నడిబొడ్డున వెలసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం నుండి నేడు బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం పీఠాధిపతి సనారి వీరయ్యస్వామి ఆధ్వర్యంలో పామిడి పురవీధుల గుండా మేళ తాళాల డోలక్ వాద్యాల మధ్య ఘనంగా ఊరేగించారు. పురవీధుల్లో యావన్మంది భక్తాదులు ప్రతి ఇంటి దగ్గర కాయ కర్పూరంతో స్వామివారికి సమర్పించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా దేవాలయంలో బుధవారం అర్చనలు అభిషేకాలు పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తదనంతరం బాలికలచే శాస్త్రీయ కూచిపూడి భరతనాట్యం నిర్వహించబడును అని, సదనంతరం పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ఊరేగింపు సందర్భంగా మైకులో ప్రకటించడం అయినది. ఈకార్యక్రమంలో సనారి వీరయ్యస్వామి, శ్రీనివాసులు కళ్యాణ్ తదితర వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమము నందు నిత్యవసరుకులు పంపిణీ




**అమడగూరు,జూలై28.అక్షరటైమ్స్:-** మండల పరిధిలోగాజులపల్లి గ్రామం కూడలిలో ఉన్నటువంటి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి రమేష్ రెడ్డి గారు (మోపురి), స్వర్ణలక్ష్మి (కదిరి) గారు కలసి ఆశ్రమంలో నిత్య సరుకులు అందజేశారు. వీరు గత నాలుగు సంవత్సరాలుగా ఆశ్రమానికి నిత్య సరుకులు అలాగే సహాయ సహకారాలు అందించుతూ వచ్చారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని వృద్ధుల తరఫున ఆశ్రమం తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని రమేష్ రెడ్డి గారిని స్వర్ణలక్ష్మి గారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

# మాజీ ఎంపీపీ తాటిచెర్ల మహబూబ్ సాబ్ ను పరామర్శించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**నల్లచెరువు,జూలై28.అక్షరటైమ్స్:-** నల్లచెరువు మండలం మాజీ ఎంపీపీ తాటిచెర్ల మహబూబ్ సాబ్ పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయనతోపాటు మండల కన్వీనర్ పి రాజశేఖర్ బాబు నాయకులు కార్యకర్తలు పాల్గొనరు

# ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ పాదయాత్రలో పాల్గొన్న జెకేపల్లి ఎస్సీ కాలనీవాసులు



**ఆమడగూరు,జూలై28.అక్షరటైమ్స్:-** వీమండల పరిధిలోజేకేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్తలు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలకృష్ణ సినీ పరిశ్రమల కాకుండా రాజకీయంగా ప్రజలకు ఎంతో సేవ చేస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచిన నందమూరి తారకము రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ గారి ఆరోగ్యం కుదుటపడాలని ఎస్సీ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ బేకరీ గంగాధర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు యువకులు అభిమానులు ప్రజలు హిందూపూర్ నుంచి కదిరికి పాదయాత్ర చేస్తున్నారు అలాంటి మంచి కార్యక్రమానికి సంకల్పం చుట్టిన బేకరీ గంగాధరన్న అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయాల పైన పని చేయాలని లని ఒక హిందూపూర్ ప్రజలపై కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు అభిమానులపై పై ఆయనకున్న ప్రేమ అభిమానాలు ఎంతో విలువైనవి అందుచేతనేఅలాంటి మహనీయుడు నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ అడుగుజాడల్లో ఆయన ఆశయాల పైన పనిచేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ హిందూపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే హిందూపురం ప్రజలకు చేసిన సేవలు గుర్తించుకునే బేకరీ గంగాధర పాదయాత్ర చేస్తున్నాడు అలాంటి పాదయాత్రలో అమడుగురు మండలం జెకె పల్లి పంచాయతీ జేకేపల్లికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు బాలయ్య అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని బాలయ్య ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని పాదయాత్రలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మంజునాథ భార్గవ్ జే కే పల్లి టిడిపి నాయకులు దండు పెద్ద నారాయణ పి అంజన్నప్ప కొమ్ము అంజనప్ప దండు రమణప్ప నాగరాజు వారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజీనామా చేయాల్సింది నారా లోకేష్ కాదు - వైసీపీ ఎమ్మెల్యేలే

### ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్



**తాడిమర్రి,జూలై28.అక్షరటైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల భూషణ్ మాట్లాడుతూ, నారా లోకేష్ రాజీనామా కోరుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు ముందుగా తమ ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు చేసిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నిర్వహించకుండా, జాబ్ క్యాలెండర్ అమలు చేయకుండా లక్షలాది మంది నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. అలాంటి వారు నేడు నైతిక విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకాన్ని డీఎస్సీ ఫైల్‌పై చేసి 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించడం ద్వారా యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని పేర్కొన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకత్వానికి, మాట ఇచ్చి విస్మరించే నాయకత్వానికి మధ్య ఉన్న తేడాను రాష్ట్ర ప్రజలు స్పష్టంగా గుర్తిస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ పై రాజకీయ విమర్శలు చేసే ముందు వైసీపీ ఎమ్మెల్యేలు తమ పాలనలో డీఎస్సీ ఎందుకు నిర్వహించలేదో, జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-యూనిట్ ఇన్‌చార్జ్ రాజశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాలల హక్కుల కమిషన్ తనిఖీ

### విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### కేజీబీవీ ఫలితాలపై డా. శ్రీనివాసమూర్తి అసంతృప్తి



**గుడిబండ,జూలై28.అక్షరటైమ్స్:-** గుడిబండ మండలం పరిధిలో కరికేర గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి. శ్రీనివాసమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి పరిస్థితులు, పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్యం, భద్రతా అంశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలోని వసతి గృహాలు, తరగతి గదులు, వంటశాలను పరిశీలించిన ఆయన విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై డా. శ్రీనివాసమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రతి విద్యార్థినిపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థినుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో మరింత నాణ్యత పెంచాలని తెలిపారు. పాఠశాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, రవిశంకర్, డా. కృష్ణమూర్తి, శ్రీనివాసులు, నాగరాజు,రమేష్, నారాయణప్ప,భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి రాజకీయ సమాధి తప్పదు: ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు




**రాయదుర్గం,జూలై28.అక్షరటైమ్స్:-** అసత్యాల పునాదులపై ప్రారంభమైన వైసీపీ తన ప్రస్థానంలో కీలకమైన అంశాల్లో ఏనాడూ నిజం చెప్పిన పాపాన పోలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అత్యంత పకడ్బందీగా డీఎస్సీ పోటీ పరీక్ష నిర్వహిస్తే పదేపదే సత్యదూరమైన ఆరోపణలు చేయడం ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్సీపై వైసీపీ వైఖరిని ఆయన తీవ్రంగా ఎండగట్టారు. అక్రమాలు జరిగాయని నిరూపించదగ్గ స్పష్టమైన ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని నారా లోకేష్ చేసిన సవాలును జగన్ ఎందుకు స్వీకరించలేదని నిలదీశారు. బహుశా నిజం చెబితే జగన్ తల వేయి ముక్కలు అవుతుందేమో..! అన్న శాపం ఏమైనా ఉందేమోనని ఎద్దేవా చేశారు. జగన్‌ది ఒక బూర్జువా మనస్తత్వమని కాలవ ఆరోపించారు. ఆయనకు పేదల పట్ల వ్యతిరేకత, చిన్నచూపు, ఏహ్యభావం ఉన్నాయన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగై పేదలు చదువుకుని తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకు ఇష్టం ఉండదన్నారు. అందుకే అడుగడుగునా జగన్ అతని పార్టీ నాయకులు డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 148 రోజుల్లోనే అత్యంత పకడ్బందీగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందిని ఉపాధ్యాయ పోస్టుల్లో నియమించిన ఘనత లోకేష్ బాబుకు దక్కుతుందన్నారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షల నిర్వహణ, నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. వాస్తవానికి జాతీయస్థాయిలో జరిగే జేఈఈ లాంటి పరీక్షల నిర్వహణలో అనుసరించిన అత్యుత్తమ ప్రమాణాలు డీఎస్సీలో కూడా పాటించడం జరిగిందన్నారు. డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ దుర్మార్గ ధోరణికి నిదర్శనమన్నారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలు ఉపాధ్యాయ వృత్తిలో కొలువుదీరిన అత్యంత ప్రతిభావంతులను అవమానించడమే అవుతుందన్నారు. వారి మేధస్సును పరిహసించడం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ఏనాడూ ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా పేదల విద్యను అపహాస్యం చేశారని ఆరోపించారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఆయన, 2024 ఎన్నికల ముందు ఉత్తుత్తి నోటిఫికేషన్ ఇచ్చి మిన్నకుండిపోయారని విమర్శించారు. నిరుపేదలు ఎక్కువగా చదువుకుంటున్న ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, మౌలిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలను కూడా మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించగలిగితే సామాన్యుడు కూడా అత్యున్నత స్థాయికి ఎదగగలడన్నారు. పేదరికం నుంచి వచ్చిన వారికి సమాజం పట్ల గౌరవం, విశ్వాసం ఎక్కువన్నారు. అలాంటి వారి వల్ల సమాజానికి చాలా మేలు జరుగుతుందని చెప్పడానికి అట్టడుగు స్థాయి నుంచి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఉదాహరణ అన్నారు. అదే లక్ష్యంతో నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నారన్నారు. ఆయన తీసుకుంటున్న చర్యల వల్ల నేడు సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతోందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కూడా ప్రభుత్వ స్కూళ్లలో చేరుతున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్న భరోసా ఇవ్వడం వల్లే ప్రైవేటు పాఠశాలలకు సమానంగా సర్కారు బడులు ఎదుగుతున్నాయన్నారు. ఒక ఆదర్శమైన విద్యా వ్యవస్థను రాష్ట్రంలో తీర్చిదిద్దడానికి లోకేష్ నిత్యం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. మెరుగుపడుతున్న విద్యా వ్యవస్థ గురించి తక్కువ చేసి, నీచంగా మాట్లాడడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి ఆరోపణలతో ఆ పార్టీకి రాజకీయ సమాధి తప్పదని ఎమ్మెల్యే కాలవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు గుర్రప్ప, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టం

### ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం,జూలై28.అక్షరటైమ్స్:-** చంద్రబాబు నాయుడు పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మంగళవారం రాయదుర్గం పట్టణంలోని 13వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఇంటింటికి వెళ్తుంటే..! ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతూ చంద్రబాబు పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వారే చక్కగా వివరిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారుల స్పందన చూస్తుంటే ఆనందమేస్తోందన్నారు. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించే 'తల్లికి వందనం' ద్వారా అర్హత కలిగిన కుటుంబాల్లోని పిల్లలకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ రైతులకు ఏడాదికి రూ.20వేల పెట్టుబడి రాయితీ అందుతోందని వారు చెబుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో 2014--19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్ల పాలన లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకే ప్రజలు తమను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా కఠినంగా వ్యవహరిస్తుండటంతో ప్రశాంతమైన వాతావరణంనెలకొన్నదన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించడం, సంక్షేమాన్ని చేరువ చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమవుతోందన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తున్నందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. తెలుగు ప్రజలకు ఇలాంటి సమర్థవంతమైన, దార్శనిక నాయకుడు లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, వార్డ్ ఇంఛార్జి నాగరాజు నాయక్,పరిశీలకులు గుర్రప్ప,సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ,క్లస్టర్ ఇంఛార్జి పోరాళ్ల పురుషోత్తం, కొండాపురం శ్రీనివాసులు, ధనర్జున,బుదురు తిప్పేస్వమి,డబ్బిడి శివ,అన్నే బసవరాజు, అ న్నే వీరేష్, ఆనంద్,జీలాన్, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

# బాలకృష్ణ ఆరోగ్యం కోసం ఖాద్రీలో మహిళా నాయకురాళ్ల ప్రత్యేక పూజలు

### వసుందరాదేవి జన్మదినం సందర్భంగా అర్చనలు



**కదిరి,జూలై28.అక్షరటైమ్స్:-** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యం చేకూరి త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ తెలుగుమహిళా నాయకురాళ్లు మంగళవారం కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలకృష్ణకు అత్యంత ఇష్ట ఆరాధ్య దైవంగా భావించే శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ఆయన ఆరోగ్యం కోసం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేయించారు. అదేవిధంగా బాలకృష్ణ సతీమణి శ్రీమతి వసుందరాదేవి జన్మదినం సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, దీర్ఘాయుష్షు కలగాలని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి ఆశీర్వాదాలు కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళా నాయకురాళ్లు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకురాళ్లు మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు. ఆయన మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, పార్టీ శ్రేణులు ప్రార్థనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తాము కూడా కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే బాలకృష్ణ సతీమణి వసుందరాదేవి జన్మదినం సందర్భంగా కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, దైవానుగ్రహం ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉండాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీట్ల రమణమ్మ, పార్లమెంట్ సెక్రటరీ గంగరత్నమ్మ, హిందూపురం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు విజయ, వడ్డెర్ల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, చిలమత్తూరు సింగిల్ విండో చైర్‌పర్సన్ చెన్నమ్మతో పాటు పలువురు తెలుగుమహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీ విద్యార్థి విభాగం ఎస్కేయూ నూతన కమిటీ ఎన్నిక

### ఎస్కేయూ కన్వీనర్‌గా మంజునాథ్, కో కన్వీనర్‌గా అర్జున్

### యూనివర్సిటీలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్



**అనంతపురం,జులై28.అక్షరటైమ్స్:-** బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్కేయూనివర్సిటీలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్కే యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని అనంతరం బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ఎన్నికల్లో ఎస్కే యూనివర్సిటీ కన్వీనర్‌గా మంజునాథ్, కో కన్వీనర్‌గా అర్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎస్కే యూనివర్సిటీలో విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా యూనివర్సిటీలో ఉన్న వసతి గృహాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే విద్యార్థులు ఉంటున్న వసతి గృహాలను మరమ్మతులు చేసి యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. నూతనంగా యూనివర్సిటీ కన్వీనర్, కో కన్వీనర్‌గా ఎన్నికైన బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నాయకులు యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై పోరాడుతామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నాయకులు యోగేష్, బాలు, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టిన డాక్యుమెంట్ రైటర్స్ కు మద్దతు తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి.జగదీష్



**గుంతకల్,జూలై28.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టిన డాక్యుమెంట్ రైటర్స్ కు మద్దతు తెలపడానికి వెళ్లిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీశ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, (AIYF) నాయకులు నందు,(AISF) జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ సీపీఐ నాయకులు ఉమ్మర్ బాషా, దౌల, హమాలి నాయకులుపెద్దయ్య, , మద్దతు ఈవ్వవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ. రాష్ట్ర, ప్రభుత్వాలు పీజీ డిగ్రీ చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమఅయినది. అందుకు చదువుకున్న కొంతమంది నిరుద్యోగులు దస్తావేదుల రైటర్లు రాష్ట్రంలో రెండున్నర లక్ష మంది ఉపాధి పొందుతున్నారు, పరోక్షంగా బీడీ కొట్టు, జిరాక్స్ సెంటర్, బుక్ స్టాల్ స్ , టిఫిన్, భోజనాలు హోటల్స్ ఈ విధంగా ఐదు లక్షల కుటుంబాలు పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు దస్తావేజులు రైటర్ పనిని ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పజెప్పడం వల్ల ఏడున్నర లక్ష కుటుంబాలు రోడ్లు పాలు అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, చదువుకున్న వారందరి కూడా ఉపాధి చూపిస్తామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇవ్వడం జరిగింది , నేటికీ నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ నీటిపై వ్రాతగా నిలిచిపోయింది. డాక్యుమెంట్ రైటర్ల జీవితాలతో చెలకాటుమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి వచ్చే విధంగా విజయవాడ ధర్నా చౌక్ దద్దరిండేలా ఉద్యమాలు చేపట్టాలని,మనిషి ప్రాణం తర్వాత రెండవ ప్రాధాన్యత ఆస్తులకే ఇవ్వడం జరుగుతుంది. అలాంటి ఆస్తులకు ఈరోజు భద్రత లేకుండా పోవడానికి (PPP)విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వస్తుంది. కావున రాష్ట్ర స్థాయి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి, డాక్యుమెంట్స్ రైటర్లు తో చర్చలు జరిపి వారి న్యాయమైన కోరికలు తీర్చాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే డాక్యుమెంట్ రైటర్స్ చేస్తున్న ఉద్యమానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఓబుళంపల్లి,గురంపాడు గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న

**కమలాపురం నియోజవర్గ అబ్జర్వర్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు**

**గుంతకల్,జూలై28.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుర్రంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం డోర్ డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పత్తి హిమబిందు అనంతరం ఆమె మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో కమలాపురం నియోజకవర్గ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు, కమలాపురం నియోజకవర్గ అబ్జర్వర్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు బూత్ నెం.86, 87 పరిధిలోని ఓబుళంపల్లి, గురంపాడు గ్రామాల్లో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకొని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు వివరించారు.అలాగే మన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేయడమే ఈ 45 రోజుల డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు టీడీపీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, యూనిట్ ఇన్చార్జ్‌లు, బూత్ ఇన్చార్జ్‌లు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద పాల్గొన్నారు.



# ప్రతి గడపకు సంక్షేవ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం కృషి

**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఈటె స్వామిదాసు**



**అనంతపురం,జూలై28.అక్షర టైమ్స్:-** ప్రతి గడపకు అభివృద్ధి ఫలాలు, ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. మంగళవారం రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం 31వ డివిజన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, 31వ డివిజన్ ఇంచార్జ్ రామకృష్ణ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటె స్వామి దాసు మాట్లాడుతూ.. 31వ డివిజన్ లో ప్రతి ఇంటిని సందర్శిస్తూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. డివిజన్ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు, ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా కూటం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# బాలయ్య కోసం భక్తి పాదయాత్ర

**అభిమానులతో కలిసి ఖాద్రీ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట**

**హిందూపురం నుంచి కాలినడకన వచ్చిన వందలాది మంది అభిమానులు**

**బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు..**

**వసుందరాదేవి జన్మదినం సందర్భంగా అర్చనలు**

**బాలయ్య అభిమానులకు ఘన స్వాగతం పలికిన డైమండ్ ఇర్ఫాన్**







**కదిరి,జూలై28.అక్షరటైమ్స్:-** నందమూరి బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ హిందూపురం నుంచి కాలినడకన భక్తి పాదయాత్రగా కదిరికి చేరుకున్న వందలాది మంది బాలయ్య అభిమానులు మంగళవారం శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ దర్శనానికి ముందు అభిమానులు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంటతో కలిసి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక సంకల్ప పూజల్లో పాల్గొన్నారు. బాలకృష్ణకు అత్యంత ఆరాధ్య దైవంగా పేరొందిన శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కందికుంట ప్రత్యేక సంకల్పంతో అర్చనలు చేయించారు. బాలయ్యకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు వచ్చి మునుపటిలాగే సేవా కార్యక్రమాలను కొనసాగించాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ సతీమణి వసుందరాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, కుటుంబానికి శుభాభివృద్ధి కలగాలని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. బాలకృష్ణ కుటుంబంపై ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకు రావాలని ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, పార్టీ శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం బాలయ్యపై ఉన్న అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. హిందూపురం నుంచి కాలినడకన వచ్చిన అభిమానులు మాట్లాడుతూ, బాలయ్యపై తమకున్న అపారమైన అభిమానంతోనే ఈ భక్తి పాదయాత్ర చేపట్టామని తెలిపారు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి కృపతో బాలకృష్ణ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ హిందూపురం నుంచి వచ్చిన వేలాది మంది బాలయ్య అభిమానులకు వసతి తదితర అన్ని సౌకర్యాలను స్వయంగా పర్యవేక్షిస్తూ,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పి. సల్మాన్ ఖాన్, కదిరి రూరల్ మండల కన్వీనర్ హరి,ఐ టీ డి పి జిల్లా కన్వీనర్ జె. ఎస్ మన్సూర్, హిందూపురం, కదిరి నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, విశ్వాసం, అభిమానానికి ప్రతీకగా సాగిన ఈ భక్తి పాదయాత్ర, ప్రత్యేక పూజలు ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

# జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి నీ ఆహ్వానించిన ఆత్మకూరు ఎంపీపీ హేమలత





**గుంతకల్,జూలై28.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు వైసిపి మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి నివాసం కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆత్మకూరు ఎంపీపీ హేమలత అలాగే ఆహ్వాన పత్రిక వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి కు వివాహ మహోత్సవం ఆహ్వాన పత్రిక అందజేసిన ఆత్మకూరు ఎంపీపీ హేమలత ఆమె మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డితో మాట్లాడుతూ వివాహ మహోత్సవం వేడుక కు కుటుంబం మొత్తం సమేతంగా వచ్చి దంపతులను ఆశీర్వదించాలని కోరారు అలాగే ఎంపీపీ హేమలత తో జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ కుటుంబం మొత్తం వచ్చి వివాహ వేడుకకు హాజరవుతామని తెలియజేశారు అనంతరం హేమలతకు జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి తన సాంప్రదాయం తో కుంకుమ బొట్టు, పెట్టి బట్టలు చేతికి అందించి వారికి కచ్చితంగా వివాహం కు హాజరవుతామని చెప్పారు.

# 650-2లో అక్రమ పట్టాలు రద్దయినా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి

**అధికారులు చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతాం: ఎలక్ట్రిషన్ అసోసియేషన్**









**ధర్మవరం,జులై28.అక్షరటైమ్స్:-** 650-2లో అక్రమంగా మంజూరు చేసిన పట్టాలు రద్దు చేసినప్పటికీ, సంబంధిత ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలను తక్షణమే అడ్డుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో, తహసీల్దార్ (ఎమ్మార్వో), మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు.అక్రమ పట్టాలు రద్దయిన తరువాత కూడా నిర్మాణాలు కొనసాగుతుండటంపై అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత ప్రాంతంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన స్థలాలు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ, తగిన చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరించారు. అవసరమైతే భవిష్యత్తులో చేపట్టబోయే అన్ని కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోవిందరాజులు, తాజుద్దీన్, మసూద్, సురేంద్ర, లక్ష్మీనారాయణ, రామసుబ్బయ్య, ఓబులేసు, పెద్దన్న, ప్రకాష్, రామకృష్ణతో పాటు పలువురు ఎలక్ట్రిషన్‌లు పాల్గొన్నారు.

# కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం

**వి.ఎన్.పల్లి మండలం రెండేళ్ల నమ్మకం సంక్షేమం,అభివృద్ధి**

**డోర్ టు డోర్ కార్యక్రమం పాల్గొన్న**

**కమలాపురం నియోజకవర్గ అబ్జర్వర్,టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు**



**గుంతకల్,జూలై28.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** కడప జిల్లా వివిన్.పల్లి మండలంలోని బూత్ నెం. 142 పరిధిలో నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఆర్గనై జింక్ కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి కట్టుబడి ఉందని అలాగే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగాకూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. 45 రోజుల "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి" ప్రచార కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్. పల్లి టీడీపీ మండల కన్వీనర్ బి. భాస్కర్ రెడ్డి, ఇన్చార్జ్ అరుణకుమారి, బూత్ ఇన్చార్జ్ జనార్ధన్ రెడ్డి, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు డిజిటల్ పొదుపు,భద్రతపై అవగాహన మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం,జూలై28.అక్షరటైమ్స్:-** డ్వాక్రా మహిళలకు డిజిటల్ పొదుపు, భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ భాస్కర్, టౌన్ మిషన్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని 43 నందు గల డ్వాక్రా సంఘాల మహిళలు పొదుపు చేస్తున్న నగదు మొత్తాన్ని డిజిటల్ పద్ధతిలో మొబైల్ నందు భద్రపరిచే విధంగా ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించిన ప్రత్యేక యాప్ అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి మహిళ సంఘములోని ప్రతి సభ్యురాలు ఈ యాప్ను వినియోగించుకోవాలని తెలిపారు. డిజిటల్ లావాదేవీలకు మహిళలు అలవాటు పడాలని తెలిపారు. ప్రత్యేక యాప్ను ప్రతి సభ్యురాలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. మహిళలకు యాప్ డౌన్లోడ్ విధానము ,వినియోగము, డిజిటల్ లావాదేవీల, భద్రత, పొదుపు సొమ్ము నిర్వహణపై మెప్మా సిబ్బంది కూడా వివరించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు, సాంకేతికను చేరువచేయుటలో ఈ యాప్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు మహిళలు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన దస్తావేజులేఖరులు సంక్షేమ సంఘం



**ధర్మవరం,జులై28.అక్షరటైమ్స్:-** ఈనెల 20వ తారీకు నుండి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు తలపెట్టిన పెన్ డౌన్ కార్యక్రమం మంగళవారం రోజుకు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బుధవారం రోజున పుట్టపర్తి లోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళవలసిన కార్యక్రమం అనివార్య కారణాలు వల్ల వాయిదా వేయడం జరిగింది గురువారం రోజు దస్తావేజులేఖర్లతో కలసి వెళ్లి జీవో నెంబర్ 396ను రద్దు చేయాలని పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్ నుండి ర్యాలీ గ కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుంది. కావున దస్తావేజులేఖరులందరూ తప్పకుండా హాజరు కావాలని దస్తావేజులేఖర్ల సంఘం కోరారు

# అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత భరోసా పథకం అమలు చేయాలి

**ఆర్ఎస్పి,బీఎస్పీ పార్టీ నాయకులు**



**ధర్మవరం, జులై 28 అక్షరటైమ్స్:-** చేనేత కార్మికులకు అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత పథకాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ ఆర్ ఎస్ పి, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ బి ఎస్ పి పార్టీల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏవో ఖతి జూన్ కుబ్రా వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్ ఎస్ పి, పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది జాతీయ చేనేత దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చేనేత కార్మికునికి ఏటా 25 వేల చేనేత భరోసా అందజేస్తామని ప్రకటించారు కానీ నేటి వరకు ఒక్క రూపాయి కూడా అందించకుండా చేనేత కుటుంబాలను తీవ్ర నిరాశలోకి నెట్టిందని మండిపడ్డారు.ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో ప్రతి చేనేత కుటుంబం 50 వేల మేర నష్టపోయిందని రానున్న ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం నాటికి ఒక్కొక్క అర్హులైన చేనేత కార్మికుడికి 75 వేల చెల్లించి ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా చేనేత 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి అని, ధర్మవరంలో చేనేత ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి అని తెలిపారు. వార్పు, జరీ, ముడి సరుకుల ధరలను తగ్గించాలి.మగ్గం నేసే చేనేత కార్మికుల కూలి రేట్లను తక్షణమే పెంచాలి అని డిమాండ్ చేశారు..ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ పి పార్టీ నాయకులు మంజుల నరేంద్ర, నరసింహులు, లోకేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యార్థులకు కంటి పరీక్షలు

**తాడిమర్రి,జూలై28.అక్షరటైమ్స్:-** తాడిమర్రి కస్తూరిబా పాఠశాలల్లో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న పిల్లలకు కంటి అద్దాలు వ్రాయడం జరిగిందని అప్తాలమిక్ అసిస్టెంట్ ఊరుకుందప్ప తెలిపారు,మొత్తం 284 మంది పిల్లలకు గాను 24 మంది పిల్లలకు కంటి అద్దాలు వ్రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ కంటి జాగ్రత్త ఉరుకుందప్పతెలిపారు ,ఎంపీహెస్ రామ్ కుమార్, ఎం పి హెచ్ ఎ జానకి రామ్, ఏ ఎన్ ఎం కోమల, ఆశలు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ బీవీ జగన్నాథరాజు ను కలిసిన ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు కిరోసిన్ పోతలయ్య





**ధర్మవరం,జులై28.అక్షరటైమ్స్:-** ధర్మవరం నూతన డిఎస్పీగా విచ్చేసిన బీవీ జగన్నాథ రాజు ను తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు 14. టిడిపి ఇన్చార్జ్ కిరోసిన్ పోతలయ్య గారు,గజ్జల సుబ్రమణ్యం (ఫ్రీ షాప్ డీలర్ ), ధర్మవరం బేల్దారు సంఘం ప్రెసిడెంట్ కత్తే నాగరాజు గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా డీఎస్పీ ని కలిసి శాలువా పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగినది.

# గత ఐదేళ్లకు-ఈ రెండేళ్లకు ఉన్న తేడాను ప్రజలు గుర్తిస్తున్నారు

**ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**
**దుర్గానగర్ లో అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగిన శ్రీరామ్**
**పలు చోట్ల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా అడుగులు**
**వైసీపీ పాలనలో అడుగుకో గుంత అంటూ శ్రీరామ్ విమర్శలు**





**ధర్మవరం,జులై28.అక్షరటైమ్స్:-** గత ఐదేళ్ల వైసీపీ పాలనకు.. ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజలు గుర్తిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 31వ వార్డు దుర్గానగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని శ్రీరాముల వారి ఆలయం వద్ద శ్రీరామ్ కు స్థానిక నాయకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు అందజేస్తూ.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుంటూ ముందుకు సాగారు. దుర్గానగర్ లో ఎక్కువగా విద్యుత్ తీగలు కిందివరకు ఉన్నాయని స్థానికులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సుమారు 20ఏళ్ల క్రితం వేసిన పోల్స్ ఉండటం వలన అవి దెబ్బతినడం, విద్యుత్ తీగలు కిందకు రావడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఈ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని శ్రీరామ్ సూచించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పడిన ఇబ్బందులను కూడా ప్రజలు ప్రస్తావిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అడుగుకో గుంత కనిపించేదన్నారు. 10నిమిషాల ప్రయాణానికి గంట సమయం పట్టేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ సహకారంతో రోడ్ల మరమ్మత్తు చేయడం, కొత్త రోడ్లు వేయడం వంటివి చేశామన్నారు. దీనిపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. దీని వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగయ్యాయన్నారు. ఇలాంటి అనేక అంశాలను ప్రజలకు వివరిస్తూ.. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్తున్నారన్నారు. ఇంకా 43రోజుల పాటు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను కూడా పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామని శ్రీరామ్ తెలిపారు.

# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ.

జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవ డం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు. కానీ, తాము చెప్పిన ప్రమాణాలతో లేకుంటే పత్తి కొనుగోలు చెయ్యబోమని, మద్దతు ధరలు ఇవ్వబోమని నిబంధనలు మాత్రం తీసుకొస్తున్నది. దేశంలోని వాతావరణ పరిస్థితులు పాలకులకు పట్టవు. వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటలు, రైతుల కష్టాలు వారికి కనపడవు. కానీ, మేలైన పతి కే మద్దతు ధర ఇస్తామంటారు. అసలు సీసీఐ ఉన్న ది రైతుల కోసమా లేకా దళారీల కోసమా, కార్పొరే ట్ శక్తుల కోసమా? సమాధానం చెప్పాలి. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పత్తి ఆగమైంది. ఇలాంటి పరిస్థితుల్లో 8 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామంటే ఎలా? ఇప్పుడు ఆ పత్తి రైతులంతా విధిలేక అగ్గువసగ్గువకు దళారీలకు అమ్ముకోక తప్పని పరిస్థితి కల్పించింది ఈ సీసీఐ కాదా? సీసీఐని ముందుపెట్టి పత్తి రైతులతో ప్రభుత్వాలు ఆడుతున్న నాటకమే ఇదంతా. పెద్ద పెద్ద కాటన్ పరిశ్రమలకు లాభాలు చేకూర్చేందుకు చేస్తున్న ఉపాయాలే ఇవి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిజానికి పత్తి పరిశ్రమను బలోపేతం చేయడానికే ఉద్దేశించినదైతే, అది ముందుగా బలోపేతం చేయాల్సింది పత్తి రైతులను. అందుకు నిత్యం నూతనంగా వస్తున్న మార్పులను రైతులకు వివరించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలు ఏవో ప్రచారం చేయాలి. ప్రకృతి ప్రకోపించినప్పుడు తేమ తదితర విషయాలను పక్కనపెట్టి కొనుగోళు చేయాలి. తద్వారా రైతు నష్టాలపాలు కాకుండా చూడాలి. రైతుకి స్థిరంగా మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే పత్తి పరిశ్రమను బలోపేతం చేసినట్టు అవుతుంది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమీ ఎరుగనట్టు గమ్మునుండటం విషాదకరం. కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, కట్టలేని స్థితిలో ఉన్నాయని ఎంతో ఉదారంగా రూ.వేల కోట్ల రుణాలను రైటాఫ్ చేసే ప్రభుత్వం రైతుల కష్టాల గురించి ఇసుమంతైనా పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణికి నిలువుటద్దం. దీన్నిబట్టి పాలకులు పనిచేస్తున్నది ఎవరికోసమో తేటతెల్లమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పత్తి రైతుల మెడలపై పెట్టిన నూతన రూల్స్ కత్తిని తొలగించాలి. ఇందుకు సమాజం మొత్తం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ అనుయాయుల కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు తమ ఇష్టానుసారం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. సామాన్యుల నెత్తి మీద మోయలేని భారం పడుతూనే ఉంటుంది. పేదలు పరోక్షంగా ధరాఘాతానికి బలవుతూనే ఉంటారు. (వ్యాసకర్త: ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ,

# ఉద్యమ వేదిక.. చైతన్య దీపిక




1893 నుంచి 1945 మధ్య అర్ధ శతాబ్దానికి పైగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ తెలంగాణ ప్రజల చైతన్య వేదికగా నిలిచింది. 1862లో ఏర్పాటైన ఈ హైస్కూల్/ కాలేజ్ ప్రాంగణంలోనే జాతీయ స్థాయి సంస్కరణవాదులు, ఉద్యమకారులు, ఉద్యమ సంస్థల నాయకులు తమ కార్యకలాపాలను ప్రారంభించి, కొనసాగించారు. 1893 ఫిబ్రవరి 13న మహబూబ్ కాలేజీలో స్వామి వివేకానంద జరిపిన మహాసభ, చేసిన ప్రసంగం (మై మిషన్ టు ది వెస్ట్) ఇటు తెలంగాణలోనూ, అటు ఆయన జీవితంలోనూ చేసిన మొదటి చైతన్యపూరిత ప్రసంగం. అంతకుముందు చెన్నపట్నం (చెన్నై) నుంచి రైలులో వస్తూ దారి పొడువునా తెలుగు ప్రజలకు ఆయన దర్శనమిస్తూ వచ్చారు. 1893 ఫిబ్రవరి 9న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జంట నగరవాసులకు కనువిందు చేశారు. రైల్వేస్టేషన్లలో ఆయనకు సుమారు 500 మంది స్వాగతం పలకడం అప్పట్లో అపూర్వ సంఘటన. అలనాటి పురప్రసిద్ధులు రాజా శ్రీనివాసరావు బహదూర్, మహారాజు రంగనాథ బహదూర్, పండిత రతన్‌లాల్, నవాబ్ ఇమామ్‌సింగ్ బహదూర్ మొదలగువారు రైల్వే ప్లాట్‌ఫారం మీద స్వామికి ప్రణమిల్లారు. వివేకానందుడు బసచేసిన అతిథిగృహానికి జనప్రవాహం వెల్లువెత్తింది. ఫిబ్రవరి 17 వరకు సికింద్రాబాద్‌లో స్వామి ఉన్నారు. గోలకొండకు విచ్చేసి వివిధ ప్రాంతాలను ఆయన తిలకించారు. అప్పటి నిజాం మహబూబ్ అలీఖాన్ ప్రాసాదంలో రెండు గంటలు ప్రసంగించారు. హిందుత్వం భారత జాతీయ మౌలికత్వమని, సనాతన సత్యమని వివరించారు. ఆ తర్వాతనే అమెరికా (చికాగో)లో సర్వమత సమ్మేళనంలో వివేకానంద పాల్గొనడం, ఆయన ఉపన్యాసం విని పూర్తిగా వివశులైన అన్ని దేశాల నాయకులు తబ్బిబ్బులైపోయి దీర్ఘ కరతాళ ధ్వనులతో స్వామిజీకి జేజేలు పలికారట. భారత కోకిల, హైదరాబాద్ ముద్దుల కోడలు సరోజినీ నాయుడు విచ్చేసిన సందర్భంలో మహబూబ్ కాలేజీలో ఆమె ఉపన్యాస సభ జరిగింది. 1938లో అంతర్యుద్ధంలో గాయపడినవారికి సేవలందించడానికి బొంబాయి నుంచి చైనాకు వెళ్లిన డాక్టర్ కోట్నీస్ దురదృష్టవశాత్తు వాతావరణ ప్రతికూలతల కారణంగా ప్రాణాలు విడిచారు. 1942లో మహబూబ్ కాలేజీలోనే ఆయన సంస్మరణ సభ జరిగింది. చైనా ఉద్యమ నాయకుడు చాంగ్ కై షేక్ ప్రతినిధిగా మరో ముఖ్య నాయకుడొకరు ఇక్కడికి వచ్చి నివాళులర్పించారు. అంతేకాదు, భారత వైద్య బృందం అందించిన సేవలను కొనియాడారు. 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. మహాత్ముడి పిలుపుతో ఆగస్టు 9న జంట నగరాల్లో సత్యాగ్రహాలు మొదలయ్యాయి. మొట్టమొదటి బృందంలో వట్టికోట ఆళ్వారుస్వామి, గోపిశెట్టి రాజేశ్వరరావు, నాగం బాబురావు, జంగయ్య, శ్రీకృష్ణ దూబే, కంకర్ల పెంటయ్య, బొలుసాని శ్రీధర్, సినిమా రాజయ్య, ముత్యాల వేంకటేశం సహా 142 మంది యువకులు ఇందులో పాల్గొని చిరునవ్వుతో జైలుకు వెళ్లారు. ఈ ఉద్యమంలో మహబూబ్ కాలేజీ విద్యార్థులు విజృంభించిన తీరును అందరూ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు పోలీసులను కాలేజీ ఆవరణలోకి అనుమతించలేదు. దాంతో విద్యార్థులు బయటికి రాగానే పోలీసులు కసితో చితకబాదారు. అవి రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు కావడంతో యుద్ధ విమానాల దాడి నుంచి రక్షణ కోసం రోడ్లపై గోతులను తవ్వారు. వాటిలో పడేసి విద్యార్థులను పోలీసులు హింసించారు. అయినా వెరవని విద్యార్థులు పోలీసులను గుంతల్లోకి నెట్టి వారిని పరాభవించారు. కొన్ని వారాలపాటు ఈ ఉద్యమం మహెూద్ధృతంగా నడిచింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల నుంచి నాలుగు అణాల చొప్పున అపరాధ రుసుము వసూలు చేశారు. రుసుము చెల్లించని విద్యార్థులు బహిష్కరణకు గురయ్యారు. వారి తల్లిదండ్రులకు హెచ్చరికలు పంపించారు. ఈ విధంగా చాలామంది చదువుల్లో వెనకబడిపోయారు. ఎస్.ఆర్.వేంకటేశం, బాబురావు, ఎం.రామయ్య, వి.విశ్వనాథశాస్త్రి, జి.రాజేశ్వరరావు, పి.భాస్కరమూర్తి, సోమ వేంకటేశం, ఎస్.బాలరాం మున్నగువారు.

# కోవిడ్ వ్యాధి పట్ల జాగ్రత్తలు ఎంతో అవసరం

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి**




**ధర్మవరం,జులై28.అక్షరటైమ్స్:-** కోవిడ్ వ్యాధి పట్ల జాగ్రత్తలు ఎంతో అవసరమని, వీటి పట్ల ప్రజలకు అవగాహన మరింత పెంచాలని డిప్యూటీ డి ఎం ఎల్ హెచ్ ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మెడికల్ ఆఫీసర్లకు, ఏఎన్మ్‌లకు, ఆశా కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే కోవిడ్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని, పట్టణములో ఎక్కడ వచ్చినా, ఎదుర్కొనే శక్తి ఉండాలని తెలిపారు. మాత శిశు మరణాల గూర్చి, సీజనల్ వ్యాధులు గూర్చి, ఎన్సిడి 4.0 సర్వే, వ్యాధినిరోధక టీకాలు, డిసీసెస్, మలేరియా, డెంగీ, చికెన్ గునియా, ఇతర జ్వరాల గూర్చి వారి వివరించారు. పి సి పి ఎన్ డి టి, భేటీ పడవో పడావో బేటి బచావో గూర్చి కూడా వారి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ నాయక్, డిప్యూటీ ఎ జి ఓ విజయ్ కుమార్, జీవో లక్ష్మీనారాయణ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీలకు ఘన సన్మానం



**ధర్మవరం,జులై28.అక్షర టైమ్స్:-** సెప్టెంబర్ 21తో రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయంలో చివరి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో హాజీ వలి సాహెబ్ పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ, గత ఐదేళ్లలో మండల అభివృద్ధికి ఎంపీటీసీలు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సభ్యులు అధికారులతో సమన్వయంగా పనిచేసి అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. ఎంపీడీవో హాజీ సాహెబ్ మాట్లాడుతూ, మండల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వైద్యం, విద్య, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. కార్యక్రమం ముగింపులో ఎంపీటీసీ సభ్యులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి - మరొకరికి స్వల్ప గాయాలు




**పామిడి/గార్లదిన్నె,జూలై28.అక్షర టైమ్స్:-** గార్లదిన్నె మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై తిమ్మంపేట తిమ్మంపేట దగ్గర మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో చంద్రశేఖర్ (28)అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి సంజీవ కుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసుల సమాచారం మేరకు పామిడి మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పామిడి పట్టణం పామిడి అమ్మ వీధికి చెందిన సంజీవ్ కుమార్ అనంతపురంలో పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంలో పామిడికి వస్తుండగా తిమ్మంపేట దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల డివైడర్ కు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు సంతానం కలదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రతి భావసారా క్షత్రియ విద్యార్థి ఉత్తమ ఆశయాలతో చదవాలి




**పామిడి,జూలై28.అక్షరటైమ్స్:-** బావసార క్షత్రియ కుల విద్యార్థులు ఉత్తమ ఆశయాలతో చదివి మంచి మార్కులు సాధించాలని డబ్బిదార్ ఫిర్కా భావసారా క్షత్రియ సమాజ్ అధ్యక్షులు జె. శ్రీనివాసరావు కోరారు. ఆషాడ మాస బ్రహ్మోత్సవాల సందర్భంగా పాండురంగస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొంటు 10వతరగతిలో అధిక మార్కులు పొందిన భావసారా క్షత్రియ సమాజ్ విద్యార్థులకు మంగళవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు.పామిడిలో కాపురం ఉంటువివిధ పాఠశాలలో చదివిన 10మంది విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమెంటోలను అందించారు.అలాగే 40మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.సంఘం నాయకులు, కె. శ్రీనివాసరావు , రవీంద్రనాథ్, ముకుంద, శేఖర్ ,వేణు,దత్తు, జోజోడే కుమార్, మురళీ,రవి నరసింఘ తదితరులు పాల్గొన్నారు వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.